TIMES OF VARTHA (20-04-2025)M_times of varha main (13-2).qxd 4/20/2025 6:48 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు


తెలంగాణ ఆదివారం, 20 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 264 పేజీలు 09 వెల : 6/-


# మంత్రివర్గ విస్తరణ..?

## ఆశావాహుల్లో వినిపిస్తున్న సారంగపాణి స్వరాలు

- ఆశావాహుల్లో వినిపిస్తున్న సారంగపాణి స్వరాలు
- సీఎల్పీ సమావేశానికి డుమ్మా కొట్టిన పలువురు నేతలు??
- మంత్రి పదవి ఇప్పుడు రాకుంటే ఎప్పుడు రాదు...
- మంత్రి పదవులు ఇవ్వకుంటే తిరుగుబాటుకు సిద్ధమంటున్న ఆశావాహులు??
- మాల, మాదిగ, లంబాడీలను విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త అంటున్న నేతలు.
- మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులను ఆశిస్తున్న ఆశావాహులు..
- రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, మాల్ రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్, బీర్ల ఐలయ్య, అద్దంకి, విజయశాంతి, బాలు నాయక్, శంకర్ నాయక్,

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి




నాలుగు వసంతాల అనంతరం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 17 నెలల రేవంత్ రెడ్డి పాలనలో అడుగడుగునా అన్ని అపాశృతులే. టిపిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన నాటినుండి ముఖ్యమంత్రి పదవి అలంకరించేం తవరకు సీనియర్లు, జూనియర్‌లు అంటూ అందంకుల మధ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి వర్గ ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. అయితే సుదీర్ఘకాలంగా ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ పార్టీ ఎమ్మెల్యేలలో చిచ్చు రేపనున్నది రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ఐక్యమత్యంగా ప్రజల్లో తీసుకు వెళ్లేందుకు ముమ్మరంగా ప్రచారం చేయాల్సిన నాయకులే ఒకరిపై మరొకరు సెటైర్లు వేసుకుంటూ పాలన కొనసాగిస్తున్నారు. కొందరేమో అధికార దర్పం కోసం పలు రాజకీయ పార్టీలు భారీ మళ్లీ అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మంత్రి పదవులు ఎలా ఇస్తారని వాహనంగానే ప్రశ్నిస్తున్నారు. మంత్రి పదవి ఇస్తానంటేనే పార్టీ మారినట్లు, మంత్రివర్గ విస్తరణ సందర్భంగా ఇప్పుడు ఇవ్వకుంటే మరెప్పుడు ఇస్తారంటూ బాహాటంగానే ప్రకటనలు ఇవ్వడం పార్టీ లైను కు వ్యతిరేకం కాదాఅని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. పలు పార్టీలు మారి, సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన మన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి ధర్మరాజుగా అందరిని కలుపుకొని పోయి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట చేయాల్సిన ఆయన ధృతరాష్ట్రుడి గా వివరించడం ఎంతవరకు సమంజసం అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వ్యాఖ్యానించడం పట్ల గందరగోళ్ల పరిస్థితులు నెలకొనున్నాయి. మంత్రి పదవులు ఆశిస్తున్న వారి వ్యవహారం గమనిస్తే " పూర్వం దేవతలు ఒకసారి యజ్ఞం చేస్తూ రుద్రుడి మహిమ తెలియక ఆయనకు వారు చేసే యజ్ఞభాగం ఇవ్వలేదు. ఆ శివమైన రుద్రుడు యజ్ఞాన్ని రౌద్రాస్త్రంతో చేదించగా యజ్ఞం యజ్ఞ జింక రూపం ధరించి పరుగులు తీసింది. అప్పుడు శివుడు ఆ జింకను చేత్తో పట్టుకోవడంతో విష్ణుఉ సారంగం అనే వాయిద్యాన్ని చేత పట్టుకోవడం లా మంత్రి పదవులు ఆశిస్తున్న వారి వ్యవహార శైలి గుర్తుకొస్తుంది. ప్రముఖ రాజకీయవేత్త హెరాల్డ్ రాస్ వెల్(1902-1987) రాజకీయాలలో అధికారం అంటే ఏంటో ఇలా వివరించాడు. నాటి రాజకీయాలలో ఒక వ్యక్తి గ్రామస్థాయి నుండి మండల స్థాయి నాయకుడిగా ఎదగాలంటే ఎంతో ప్రయాసాలకు కోస్తూ ప్రజల్లో మమేకమై పేరు సంపాదించేవారు. కానీ నేటి రాజకీయాల్లో అగ్రకుల సామాజిక శక్తి కలిగిన నాయకుడు తనకున్న ఆర్థిక శక్తితో ఎవరిని, ఏది, ఎప్పుడు, ఎవరితో, అధికారం కోసం సమయస్ఫూర్తితో తమ వైపు ప్రజలను ఎలా తిప్పుకోవాలో, ఎంతకైనా ఎలా తెగించాలో, సవివరంగా వివరించాడు, ఒకసారి రాజకీయ అధికారం అనుభవించిన నాయకుడు, ప్రత్యక్షంగానో పరోక్ష గాను వివిధ మార్గాలలో తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి పరోక్ష మార్గాలను ఎంచుకుంటూ, ఎంతకైనా తెగిస్తాడు అన్నది వాస్తవం. కేవలం వారి దగ్గర ఉన్న అంగభలం, ధన బలంతో ప్రత్యక్ష పరోక్ష రాజకీయాలు చేస్తూ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి వెనకాడరు. అధికార దర్పం లేకుండా వారు ఉండలేని పరిస్థితితులలో వారు ఎంతకైనా తెగిస్తారు అన్నది వాస్తవం అని ప్రముఖ రాజకీయ శాస్త్రవేత్త హెరాల్డ్ రాస్ వెల్ ఆయన రాసిన విశ్లేషత్మకమైన పుస్తకంలో వివరించారు. ఈ నేపథ్యంలో సంయోధ్య లేని ఈ ప్రభుత్వం, మంత్రివర్గ విస్తరణ అనంతరం కూలిపోతే మళ్లీ అధికారం ఎవరికి చిక్కుతుందో, అందుకు ప్రభుత్వం ఉన్నప్పుడే అనుభవించాలన్న నానుడికి మంత్రులు అనుభవిస్తున్నట్లు, కారులో పోవాల్సిన దూరాన్ని హెలికాప్టర్లో ప్రయాణించడం అందుకు నిదర్శనం అని విశ్లేషకులు బహటంగా విశ్లేషిస్తున్నారు. ఈ సంకట పరిస్థితులలో తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తనదైన శైలిలో వాటిని పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

మిగతా 7లో..

## చెప్పినట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం

- సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం
- అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు.



## అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

- తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగస్వామ్యం కావాలి
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు తెలంగాణ పురోగతికి కీలకం
- జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ శనివారం జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన 'తెలుగు వెలుగు పండుగ సంబరాలు' కార్యక్రమానికి సిఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని సిఎం రేవంత్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమలు పెరగాన్నదే : తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని ఇప్పుడు పరిశ్రమలను తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మిగతా 4లో..

## 23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు

**టారీఫ్ విధింపుల దశలో అత్యంత కీలకం**

**ట్రంప్ దెబ్బ నుంచి ఉపశమనానికి దారి**

**డీల్ ఖరారుకు అగర్వాల్ బృందం కసరత్తు**



**న్యూఢిల్లీ :** భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతాయి. ట్రంప్ భారీ స్థాయి సుంకాలు , ప్రపంచవ్యాప్త వాణిజ్య ప్రచ్ఛన్న పోరు దశలో ఇరుదేశాల మధ్య సంప్రదింపులు కీలక పరిణామం అయ్యాయి. ట్రంప్ 2 దశలో కూడా అమెరికా భారతదేశంతో పటిష్ట వాణిజ్య బంధానికి ఉత్సాహం చూపుతోంది. ఇప్పటికే అమెరికా ఈ దిశలో భారత్‌తో వాణిజ్య ఒప్పంద సంబంధిత నియమ నిబంధనలు ( టిఎంఆర్) ఖరారుకు సిద్ధం అవుతోంది. ం ఇందులో భాగంగా టారిఫ్‌లు, నాన్ టారీఫ్ విషయాలు, కస్టమ్స్ సరళీకృతం వంటి పలు అంశాలతో మొత్త 19 అధ్యాయాల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలకు ఇప్పటికే భారతీయ అధికార బృందం అక్కడికి వెళ్లనుంది. ట్రంప్ ఇటీవల తమ భారీ సుంకాల విధింపునకు 90 రోజుల విరామం ప్రకటించారు. ఈ గడువులోగానే ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు యత్నిస్తున్నారు. ముందుగా ప్రస్తుత పరిస్థితులలో ఇరు పక్షాల మధ్య అభిప్రాయ

## లఖ్‌నవూ థ్రిల్లింగ్ విక్టరీ..



రాజస్తాన్ రాయల్స్ మరోసారి చివరి ఓవర్లో 9 పరుగులు చేయలేకపోయింది. థ్రిల్లింగ్ మ్యాచ్‌లో తడబడింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ విజయాన్ని నమోదు చేసింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రెండు పరుగుల తేడాతో ఓడిపోయింది. లఖ్‌నవూ అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ విభాగాల్లో రాణించి విజయం సాధించింది. చివరి ఓవర్లో బౌలర్ ఆవేష్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి రాజస్తాన్‌ను కట్టడి చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లఖ్‌నవూకు ఆరంభంలోనే షాక్ తగిలింది. మంచి ఫామ్‌లో ఉన్న ఓపెనర్ మిచెల్ మార్ష్ (4) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్, రిషభ్ పంత్ కూడా త్వరగానే పెవిలియన్ చేరారు. అయితే ఓపెనర్ మార్‌రక్రమ్ (66), ఆయుష్ బదోనీ (50) హాఫ్ సెంచరీలతో ఆదుకోవడంతో పాటు చివర్లో అబ్దుల్ సమద్ (30) మెరుపు వేగంతో బ్యాటింగ్ చేయడంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో హసరంగా రెండు వికెట్లు తీశాడు. ఆర్చర్, సందీప్ శర్మ, తుషార్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

TIMES OF VARTHA (20-04-2025)M_times of varha main (13-2).qxd 4/20/2025 6:48 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## గోదావరి నీటి గుంతలో పడి యువకుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





జిల్లాలోని కోటపల్లి మండలం ఎర్రాయిపేట సమీపంలోని గోదావరి నదిలో శనివారం స్నానానికి వెళ్లి, పూరెళ్ల అశోక్ (20) అనే యువకుడు మృతి చెందాడు. ఇసుక కాంట్రాక్టర్ ధనాపేక్షతో పరిమితికి మించి గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరపడం వలన నీటి గుంతలో పడి అశోక్ మృతి చెందాడని ఆరోపిస్తూ, అశోక్ కుటుంబ సభ్యులు 63వ జాతీయ రహదారిపై బైఠాయించి, ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టి, బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంవత్సర కాలంలో ఈ గుంతలకు బలై ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయిన అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం హెచ్చరిక బోర్డు సైతం ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమని వాపోయారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు చేపట్టి మృతుని కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## యువత ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి

### నారాయణపురం ఎస్సై జె. జగన్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యువత ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి డబ్బులు పడగొట్టుకొని ప్రాణాలను మీదికి తెచ్చుకున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో చాలా చూస్తున్నాము. ఈ మధ్యకాలంలో హైదరాబాదులో ఒక విద్యార్థి ఐపీఎల్ బెట్టింగ్ లో లక్ష రూపాయలు పెట్టి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. దయచేసి యువత విద్యార్థుల తల్లిదండ్రులు క్రమశిక్షణతో పిల్లలను పెంచాలని వాళ్ల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని బెట్టింగులకు గాని ఇతర చెడు వసనాలకు అలవాటు అయినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని పోలీసు వారు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి తెలిసేలా వారిలో మార్పు వచ్చేలా చేస్తామని ఎస్ఐఐ జగన్ తెలియజేశారు.

## 27న బీఆర్ఎస్ రథోత్సవ సభను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్



ఈ నెల వరంగల్ లో 27 తేదీన జరగబోయే బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామంలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ చేసే అరాచకాలను అణిచివేయాలని ఆరు గ్యారంటీలు అని చెప్పి ప్రజల్ని మోసం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అరాచకాలను వెన్న కట్టడానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజల వైపు ఉంటుందని తెలియజేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ నాయకులకి పదవులు మీద ఉన్న సోయి ప్రజల అభివృద్ధి పట్ల లేదు ఈ యొక్క సభని విజయవంతం చేయాలని కోరుతూ గడ్డం నరేష్ బిఆర్ఎస్ పార్టీ నారాయణపురం మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అన్నారు.

## బిర్ఎస్వి, బిఆర్ఎస్ వై పాదయాత్ర అభినందనీయం కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



కెసిఆర్ మీద, బిఆర్ఎస్ పార్టీ మీద ఉన్న మీ అభిమానానికి ధన్యవాదాలు, మండుటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేయడంఅభినందనీయం,భవిష్యత్ మనదే అంటూ భరోసా. విద్యార్థి యువజన విభాగం నాయకులను ప్రోత్సహిస్తూ రానున్న భవిష్యత్ కాలంలో అండగా ఉంటానని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకుపోయే విధంగా మరెన్నో కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉన్నదని కేటీఆర్ పిలుపునిచ్చారు పాదయాత్ర చేసిన వారికి కేటీఆర్ నుంచి పిలుపు పాదయాత్ర చేసిన వారిని అభినందించిన కేటీఆర్

## 27న జరిగే టిఆర్ఎస్ పార్టీ రథోత్సవ సభను విజయవంతం చేయాలి

### నర్రి నరసింహ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



నారాయణపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు నాయకులు కంకణ బద్ధులై పనిచేయాలని కోరుచున్నాము రేపు ఉదయం 8 గంటలకు మునుగోడు ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు హైదరాబాదు నుండి బయలుదేరి బోనగిరి మీదుగా వరంగల్ కు బయలుదేరుతున్నారు మండలంలోని ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతి నిధులు వారి వెంట వెళ్లడానికి భువనగిరి చేరుకోవాల్సి ఒదిగా కోరుచున్నాం.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



అకాల వర్షంతో ధాన్యం తడిచి రైతులు ఇబ్బందులు పడుతున్నారని మ్యాచర్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు కల్పించాలని బ్యాంకు ఎకౌంట్లు ఓటీపీలు పట్టా భూమి పాస్ పుస్తకాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని తూకమైన ధాన్యం బాధ్యతను ఆయా కొనుగోలు కేంద్రాలు వహించాలని డబ్బులు కూడా రైతులకు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. అకాల వర్షంతో మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిచి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ధాన్యంపై కప్పడానికి పట్టాలు ఇవ్వడంతో పాటు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025

- రైతులు, ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి
- పకడ్బందీగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు శనివారం జిల్లా లోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ చట్టం యొక్క వివరాలను రైతులకు, హాజరైన ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు.గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు.అనంతరం చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండా లోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

### వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 40 శాతం మేర 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో సింహభాగం 3.12 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం కేవలం 12 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లాలో అకాల వర్షాలు కురియలేదని, ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. ధాన్యం సేకరణ కోసం సుమారు 2 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా, ఇప్పటికే జిల్లాకు కోటీ 20 లక్షల గోనె సంచులు వచ్చాయని, ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తుండడం వల్ల జిల్లాలో ఈసారి యాసంగిలోనూ సన్నరకం ధాన్యాన్ని 80 శాతానికి పైగా సాగు చేశారని, రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకే తమ ధాన్యాన్ని తెస్తున్నారని తెలిపారు.

**రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు : మంత్రి ఉత్తమ్ కుమార్**

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐకేపీ, సొసైటీ వారిపై సబ్ కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు..



- సీరియల్ ప్రకారం కొనుగోలు చేయాలి
- రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు
- క్రమపద్ధతిలో రిజిస్టర్ లో నమోదు చేయాలి
- సబ్ కలెక్టర్ వికాస్ మహతో..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని నాగన్ పల్లి గ్రామంలో కల్దుర్కి సొసైటీ,ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేయడం లేదని శనివారం నాగన్ పల్లి రైతులు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు ఫిర్యాదు చేశారు.సొసైటీ,ఐకేపీ సిబ్బంది క్రమపద్ధతిలో కొనుగోలు జరపడం లేదని రైతులు సబ్ కలెక్టర్ కు వివరించారు.ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తే అసలు కొనుగోలు చేయమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్య పై సబ్ కలెక్టర్ స్పందించి సొసైటీ అధికారులతో మాట్లాడారు. క్రమ పద్ధతిలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని,రిజిస్టర్ లో సీరియల్ ప్రకారం నమోదు చేయాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ విఠల్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.కేంద్రాల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులపై రైతులతో చర్చించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.రైతుల సమస్యను పరిష్కరించారు.రైతులకు ఇబ్బంది కలిగించే విదంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-04-2025


# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, అధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరిం చారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన అధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్పీఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవడం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తారన్నారు. ప్రగతిశీల అవార్డు గ్రహీత రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటారని తెలిపారు. ఇలా విశేష ప్రాధాన్యతతో కూడిన రైతు మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరిపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్స్, వేదిక, షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమిషనరేట్ నుంచి హాజరైన ఏ.డీ.ఏ లు హుస్సేన్ బాబు, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# బేస్ బాల్ నేషనల్స్‌కు జెడ్పిహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థులు

**రాష్ట్ర జట్టులో సంకెపల్లి శశి కుమార్, ర్యపాన్ గంగోత్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



బేస్ బాల్ క్రీడాంశంలో తొర్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. గంగ మోహన్ తెలిపారు. గత సంవత్సరం నవంబర్ 16 నుంచి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్ జిల్లాలో జరిగిన 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్ బాల్ పోటీలలో జిల్లా బాల బాలిక జట్లను ప్రథమ స్థానంలో నిలపడానికి కృషిచేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలుర విభాగంలో సంకెపల్లి శశి కుమార్, బాలికల విభాగంలో ర్యపాన్ గంగోత్రి అద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ఈనెల 22 నుంచి 26 వరకు చత్రసాల్ స్టేడియం మోడల్ టౌన్, న్యూఢిల్లీ లో జరిగే 68వ స్కూల్ గేమ్స్ జాతీయ పోటీలలో పాల్గొంటున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ గంగా మోహన్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎమ్. శ్రీనివాస్ అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు జాతీయ పోటీలలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం మరింత మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి జాతీయ అంతర్జాతీయ పోటీలలో రాణించేలా కృషి చేస్తామన్నారు.

# కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేత






టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

నారాయణపురం మండల కేంద్రంలో అభయ పౌండేషన్, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు ఈరోజు శిక్షణ పొందిన వారికి లిసర్టిఫికెట్లు సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకు బాలచందర్ శిక్షణ కేంద్రానికి సహకరించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తో కలిసి అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగు బాలకృష్ణ, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, చిలువేరు పాలా అంజయ్య, గునిగంటి రాజు,దూసరి వెంకటేష్ గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, ఆంధ్రప్రభ విలేకర్ కొండా శ్రీకాంత్ గౌడ్,విలేఖరి సింగం కృష్ణ,యువజన కాంగ్రెస్ కార్యదర్శిలు ఉప్పల నాగరాజు, కొండా నవీన్ గౌడ్, శికిలామెట్ల శివప్రసాద్, బానోతు కిరణ్ నాయక్, ఈసం శివ, అభయ ఫౌండేషన్ సభ్యులు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన పువ్వాళ్ళ రాంబాబు కుమార్తె పెండ్లి సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, అంబటి వెంకటేశ్వరరావు, అంబటి వెంకటి ,తోటకూరి వెంకటనరసయ్య, నన్నక అప్పారావు, ఎల్లంపల్లి సతీష్,స్వామినేని అప్పారావు, తోటకూర పుల్లారావు, అయినాల నాగేశ్వరరావు, తోటకూర శ్రీను, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




కోదుమూరు ఐకెపి ద్వారా సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సమైక్య అధ్యక్షురాలు బాలగాని త్రివేణి, ఏపీఎం శ్రీనివాసరావు కోదుమూరు గ్రామంలో ప్రారంభించారు. ప్రస్తుత తరుణంలో సన్న రకం వరి ధాన్యం ప్రభుత్వ మద్దతు ధర తో కొనుగోలు కు కేంద్రాలను ప్రారంభించినట్టుగా వారు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తోడ్పాటు అందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బస్వాపురం ఏ ఈ ఓ ఆయూష, కోదుమూరు పంచాయతీ కార్యదర్శి రాజేష్ ,సి సి లు అనురాధ ,భాస్కర్, సెంటర్ ఇన్చార్జి నాగమణి. రైతులు కన్నెబోయిన గోపి ,పెండ్యాల అప్పారావు ,వేముల సతీష్, చిట్టిమోదు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడను కలిసిన నారపోగు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ పుట్టినరోజు సందర్భం గా వారిని క్యాంపు కార్యాలయం లో కలిసిశుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నారపోగునాగయ్య

# రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్, జై బాపు, జై సంవిధాన్

- పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుంది
- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి పోరాటాలకు సిద్ధం కండి
- ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి



రాహుల్ గాంధీ నేతృత్వంలో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జై భీమ్, జై బాబు, జై సంవిధాన్ అశ్వరావుపేట కోఆర్డినేటర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ , జై బాపు, జై జై సంవిధాన్ కార్యక్రమాన్ని భద్రాచలం శాసన సభ్యులు ఆదినారాయణ, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, జై భీమ్, జై బాబు, జై సంవిధాన్ అశ్వరావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్లు అన్నారు. జై బాపు..! జై భీమ్..!! జై సంవిదాన్..!! అభియాన్ పాద యాత్ర శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజలతో మమేకమై రాజ్యాంగం ఉల్లంఘనల పై బీజేపీ సంఖ్యాబలంతో పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన దాఖలాలు ఎన్నో అని, అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ పరిరక్షించాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడు పై ఉందన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడ వాడన వివరించాల్సిందన్నారు. అధికారాన్ని రక్షించుకునేందుకు ఆర్ఎస్ ఎస్,భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా కులాలు మతాల మధ్య విద్వేషాలను సృష్టించి రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నదని వారు విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి, ప్రజల దృష్టిని సమస్యల నుండి మళ్ళించేందుకు బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కృషి చేస్తూనే ఉందని వారి వివరించారు. రానున్న రోజుల్లో మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. భవిష్యత్తు తరాల కోసం భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ నాయకత్వ న సైనికుల్లా కృషి చేస్తూ కాంగ్రెస్‌ని అధికారంలో తెచ్చేందుకు, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి గా చేసేందుకు కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ట్రైబుల్ విన్ ప్రాజెక్ట్ పథకం కింద జర్మనీలో ఉపాధి అవకాశాలు

- అర్హులైన నర్సింగ్ ఇబ్బందికి ప్రభుత్వపరంగా ఉచిత శిక్షణ
- జర్మనీ లాంగ్వేజ్ లో స్కిల్స్ ఉన్నవారికి ప్రాధాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ట్రిపుల్ విన్ ప్రాజెక్టు కింద జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని యాదాద్రి జిల్లా ఉపాధి కల్పన అధికారి పి సాహితి తెలిపారు., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వైద్య విద్యలో అనుభవం ఉండి 21 నుండి 38 సంవత్సరాల మధ్య వయసు కలిగిన జి ఎన్ ఎం, బిఎస్సి నర్సింగ్ లో విద్య అర్హత పొందిన పొందిన విద్యార్థిని విద్యార్థులు విదేశీ ఉపాధికి అర్హులని పై సాహితీ తెలిపారు.

### ఎంపిక కొరకు ప్రమాణాలు:

21 నుండి 38 సంవత్సరాల వయసు కలిగి,తెలంగాణ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన కాలేజీల నుండి జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ కోర్స్ లలో తీరున్రై ఉండాలి. అంతేగాక కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ నర్సింగ్ లో రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో జీఎన్ ఎం అభ్యర్థులకు కనీసం 3 సంవత్సరాల ప్రొఫెషనల్ వర్క్ అనుభవం పొంది ఉండాలి. వృద్ధుల సంరక్షణ/పాలియేటివ్ కేర్ (ఉదా. హోమ్ కేర్/నర్సింగ్ హోమ్)లో నర్సింగ్ అనుభవం, షిఫ్టుల్లో పనిచేయడం/ ఇన్-పేషెంట్ అనుభవంగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇంటెన్సివ్ కేర్ లేదా ఇంటర్మీడియట్ కేర్ యూనిట్/ జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్/ కార్డియాలజీ/ వార్డు/ జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు/ నియోనాటాలజీ/ న్యూరాలజీ/ ఆర్థోపెడిక్స్/ ఓటీ/ సైకియాట్రీ వంటి విభాగాల్లో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలి.గత 6 నెలల్లో పొందిన బీ1 సర్టిఫికేట్ కలిగిన జర్మన్ లాంగ్వేజ్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. మరిన్ని వివరాలకోసం ఆసక్తిగల అభ్యర్థులు 9440051581/9440048500/9440052081 సంప్రదించాలని లేదా తమ రెజ్యూమెను 25 ఏప్రిల్ 2025లోగా germanytriplewin2025@gmail.com%కు ఈమెయిల్ చేయాలని సూచించారు. అదనపు సమాచారం కొరకు, దయచేసి www.tomcom. telangana. gov.in సందర్శించాలని కోరారు.

# నూతన గృహ ప్రవేశంలో నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అనగాని వీరయ్య నూతన గృహప్రవేశానికి వివిధ నాయకుల హాజరై శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వెటర్నరీ డాక్టర్ ఉప్పు శ్రీహరి ,నెల్లూరు రమేష్, అనగానే మంగయ్య, అనగాని పర్సు ,బైరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను కలుపుకొని జి జి కళాశాల అభివృద్ధికి సహకరిస్తా

**గిరిరాజ్ కాలేజ్ కి రావడం పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సుమారు ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ప్రతిపక్షమైనప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీని కలుపుకొని తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన 2024 - 2025 యాన్యువల్ స్పోర్ట్స్ డే ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పెట్టిన పేరని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉండటం మన జిల్లాకు గర్వకారణం అన్నారు. గిరిరాజా కళాశాల విద్యార్థులు క్రీడాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతో పాటు ఓలంపిక్స్ లో మెడల్స్ సాధించే విధంగా లక్ష్యం ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. యువత మారకద్రవ్యల, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా శారీరకంగా, మానసికంగా దృఢంగ ఉండటానికి క్రీడలు అలవాటు చేసుకోవాలన్నారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా పేరుతో గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సాహించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మౌలిక సౌకర్యల కల్పనతో పాటు కోచ్ లను నియమించాలని సూచించారు. ఈ విషయంలో తన వంతు బాధ్యతగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా జిల్లాలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం విషయం అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేల కృషి చేస్తానని తెలియజేసారు. గిరిరాజ్ కళాశాల పూర్వవిద్యార్థిగా, అర్బన్ ఎమ్మెల్యేగా కళాశాల అభివృద్ధికి తగిన నిధులు ప్రభుత్వం నుంచి వచ్చేల కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి విషయంలో అవసరమైతే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పని చేస్తానన్నారు. ముఖ్యంగా విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ బాలమణిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ క్రీడలలో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శించి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. రంగ రత్నం, కళాశాల పీఆర్వో దండు స్వామి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (20-04-2025)M_times of varha main (13-2).qxd 4/20/2025 6:48 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-04-2025


# తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వి. గోదావరి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్.ఆర్. భవన్ కోటగల్లి నిజామాబాద్ లో మహిళ, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, ఆకుల అరుణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అనవసరమైన అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. అందంగా ఉంటే ఆత్మవిశ్వాసం గుర్తింపు వస్తాయని అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమానకరమన్నారు. కార్పొరేటు వ్యాపారం కొరకు స్త్రీని అంగట్లో సరుకుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం నీచమైన పని అన్నారు. భారతదేశంలో స్త్రీని దేవతల కొలిచే సంస్కృతి ఉందని, అటువంటి సంస్కృతి కాపాడుతున్నామని బిజెపి ప్రభుత్వం మిస్ వరల్డ్ అందాల పోటీలు తెలంగాణలో జరుగుతూ ఉంటే ఏమాత్రం వ్యతిరేకించకుండా నిశ్శబ్దంగా ఉండడం దేనికి సంకేతన్నారు. మహిళలను మరింత లైంగిక హింసకు గురి చేయడానికే తప్ప ఇంకోటి కాదన్నారు. తెలంగాణలో, దేశంలో మహిళలు ఎన్నడూ కూడా అందాల పోటీలు కోరలేదని వారి అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం మాత్రమే ఓట్లు వేయడం జరిగిందన్నారు. కానీ అధికారం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా, ప్రభుత్వ విద్య ఆసుపత్రులను కల్పించకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తున్నారన్నారు. బికినీ డ్రెస్సులు వేసుకొని తెలంగాణలో అందాల పోటీలు జరుగుతుంటే, భారతీయ మహిళ స్త్రీల గౌరవం భంగపరిచే కార్యక్రమం జరుగుతుంటే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంస్థలు మౌనంగా ఎందుకు ఉన్నారన్నారు. అందుకే ఏ రాజకీయ పార్టీ అయినా పెట్టుబడిదారులతో కలిసి ప్రజలను దోపిడీకి చేయడం జరుగుతుందన్నారు. ప్రగతిశీల ఆలోచనలతో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయుటకై కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, స్త్రీ విముక్తి మహిళా సంఘం నాయకులు పోసాని, అనసూయ, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు సత్యక్క, నాగమణి, సవిత, సంజన, అమూల్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ట్రేడ్ యూనియన్ నాయకులు శివరాజు పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కర్క గణేష్, జన్నారపు రాజేశ్వర్, సతీష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రెసిడెన్సీ విద్యార్థి రోనీ సామ్యూల్

**17 దేశాల నుంచి కీబోర్డ్ లో ప్రాతినిధ్యం, 1090 మందిలో రోనికి స్థానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నిజామాబాద్ ప్రెసిడెన్సీ స్కూల్ విద్యార్థి దేవతి రోని సామ్యూల్ స్థానం సాధించాడని ప్రిన్సిపల్ పవన్ కుమార్ తెలిపారు. ప్రెసిడెన్సీ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న దేవతి రోని శామ్యూల్ సంగీత వాయిద్యమైన కీబోర్డ్‌లో అసాధారణ ప్రతిభ కనబరచి ఈ ఘనత సాధించాడు. గత డిసెంబర్ 1న సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు హిల్లెల్ మ్యూజిక్ స్కూల్ మాస్టర్ అగస్టీన్ దండంగి ఆధ్వర్యంలో 17 దేశాల నుంచి విద్యార్థులు ప్రాతినిధ్యం వహించిన ఈ కార్యక్రమంలో రోనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంట పాటు నిరంతరంగా కీబోర్డ్ వాయించిన 1090 మందిలో బుక్ టైమ్‌లో 1046 మంది అర్హత సాధించగా వారిలో రోనీ ఒకడు స్థానం దక్కించుకోవడం గమనార్హం. ఈ విశ్వ రికార్డును గుర్తించిన గిన్నిస్ బుక్ అధికారులు, అదేవిధంగా హిల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టీన్ దండంగి.. రోనీకి ఈనెల 14న సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. ఈ గొప్ప విజయంలో రోనీ తల్లిదండ్రులు సువర్ణ క్రైత, శ్రీనివాస్ దెవతి సహకారం ఎంతో ఉందని కుమారుడైన రోని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నల్ల శమంత రెడ్డి, ప్రిన్సిపల్ పవన కుమార్, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు రోనీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

# ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో నిరుపేదల్లో ఎంతో సంతోషం

**రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారి**

**సన్న బియ్యం పంపిణీ విజయవంత అమలుపట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తం లకు అభినందనలు**

**సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం, రేషన్ దుకాణ సందర్శన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో నిరుపేదల్లో ఎంతో సంతోషం వ్యక్తం అవుతుందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతంనగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుడైన దళిత వర్గానికి చెందిన లింబాద్రి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం సన్న బియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుడిని, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.., పేద, సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తుండడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో నిరుపేదల్లో ఎంతో సంతోషం వ్యక్తం అవుతోందని అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు లింబాద్రి, అతని కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుని విజయవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఈ సందర్భంగా మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ అభినందనలు ప్రకటిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చంద్రశేఖర్ కాలనీలోని 31వ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డీ.టీ నిఖిల్, రేషన్ డీలర్ గంగామణి, డివిజన్ ఇంచార్జ్ షాకిర్, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

(మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణ పోటీ అమరావతి, బెంగళూరు, ముంబయి, చెన్నైలతో కాదని, లండన్, టోక్యో వంటి అభివృద్ధి చెందిన నగరాలతోనేనని ఆయన అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరమని, ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ నూతన కార్యవర్గం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నూతనంగా ఎన్నుకోబడిన ఎంప్లాయిస్ జేఏసీ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఐ డి ఓ సి కారార్యలయంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కార్యవర్గం నూతనంగా ఏర్పడిందని తెలియజేసి ఉత్తర్వులను అందజేశారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కన్వీనర్ అలుక కిషన్, కో కన్వీనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన టీజీఈ జేఏసీ కార్యవర్గాన్ని అభినందించి, సభ్యులందరికీ శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కో చైర్మన్లు యూటీఎఫ్ రమేష్, టిజిఆర్ఈఎస్ఏ ఎల్. రమణ్ రెడ్డి, ఎస్ టి యు ధర్మవీర్, క్లాస్ ఫోర్ నేరెళ్ల శ్రీనివాస్, టిఆర్టిఎఫ్ బి. కృష్ణారెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ ఎమ్. రవీందర్, వైస్ చైర్మన్, రామ్మోహన్ రావు, టీజీఈ జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ నూతన కార్యవర్గం
టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
నూతనంగా ఎన్నుకోబడిన ఎంప్లాయిస్ జేఏసీ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఐ డి ఓ సి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కార్యవర్గం నూతనంగా ఏర్పడిందని తెలియజేసి ఉత్తర్వులను అందజేశారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కన్వీనర్ అలుక కిషన్, కో కన్వీనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన టీజీఈ జేఏసీ కార్యవర్గాన్ని అభినందించి, సభ్యులందరికీ శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కో చైర్మన్లు యూటీఎఫ్ రమేష్, టిజిఆర్ఈఎస్ఏ ఎల్. రమణ్ రెడ్డి, ఎస్ టి యు ధర్మవీర్, క్లాస్ ఫోర్ నేరెళ్ల శ్రీనివాస్, టిఆర్టిఎఫ్ బి. కృష్ణారెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ ఎమ్. రవీందర్, వైస్ చైర్మన్, రామ్మోహన్ రావు, టీజీఈ జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గుర్తు తెలియని ఆటో డీకొట్టడంతో ఓమహిళ గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకొన్నట్లు ఎడపల్లి ఎస్సై తెలిపారు. ఈ ఘటన ఈనెల 10న ఎడపల్లి మండలంలోని బాపూనగర్ వద్ద చోటు చేసుకోగా సదరు మహిళకు తీవ్రంగా గాయలై రోడ్డుపై పడి ఉండడంతో స్థానికులు నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా శనివారం చికిత్స పొందుతూ మృతి చెందిందని సదరు మహిళను ఎవరైనా గుర్తు పడితే తమకు తెలియజేయాలనీ ఎడపల్లి ఎస్సై తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండలం గొటుముకుల, అమ్రాద్, గ్రామాలతోపాటు మాక్లూర్ కేంద్రంలో, ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను పంపిణి చేశారు. గొటుకుల గ్రామంలో టి.లక్ష్మి కి రూ. 2,6000, జస్వంత్‌కి రూ.1,8000, ఆరే సావిత్రికి రూ.15,000ల చెక్కులను, మాక్లూర్ మండల కాంగ్రేస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రవిప్రకాష్, ఉపాధ్యక్షులు రాజేశ్వర్, మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్, గొటుముకుల విడిసి అధ్యక్షులు వంజరిరవి, మాజీ సర్పంచ్ దారం ప్రవీణ్ తదితరులు ఉన్నారు. మాక్లూర్ కేంద్రంలో బీజేపీ బూత్ అధ్యక్షులు, హన్మగౌడ్, ఆర్మూర్ నియోజకవర్గం ఎ మ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి అదేనుసారం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణి చేశారు. హున్మగౌడ్ తోపాటు నాటేష్ గౌడ్, కుమ్మరి గంగాధర్, రాములు యాదవ్, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

**వర్ని, రుద్రూర్ అవగాహన సదస్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తూ, రైతుల భూములకు పూర్తి భరోసా కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. భూభారతి (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం వర్ని, రుద్రూర్ రైతు వేదికలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని తొలగించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించునుందని సూచించారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే, రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలు అందించవచ్చని సూచించారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల భూమికి సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని గుర్తు చేశారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ ఉండడం వల్ల ఇబ్బందులు పడేవారని, భూభారతిలో కేవలం నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, ఇదివరకటి ధరణిలో ఇలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుంది.. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.., భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన ఆధార్ తరహాలో భూధార్ సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. భూ వివరాలతో పాటు భూమి హద్దులతో కూడిన సర్వే మ్యాప్ పట్టా పాస్ పుస్తకానికి జత చేయబడుతుందని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ లు నివృత్తి చేశారు. భూభారతి చట్టంలో ఇంకా ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై రైతులు సలహాలు, సూచనలు చేయవచ్చని సూచించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య అన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో ఇటీవల ఎమ్మెల్సీలుగా ప్రమాణం స్వీకారం చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డికి శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ఉపాధ్యాయులు కోసం జిల్లా కేంద్రంలో త్వరలో ఆఫీస్ ఏర్పాటు చేస్తానని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని, వెంటనే పెండింగ్ లో ఉన్న 5 డిఏ లు విడుదల చేయాలని, పి ఆర్ సి అమలు చేయాలని, వేసవి సెలవులలో బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరొక ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ అధ్యక్షులు క్రైరంకొండ బాబు, బిసిటియు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, గౌరవ సలహాదారులు రమణ స్వామి, గంగోనె సంజీవ్, సతీష్, గంగయ్య, సత్యనారాయణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యాసంగి 2024-25 వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వరిధాన్యం కొనుగోలు, సన్నబియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నబియ్యంకు కనీస మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనంగా బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇందు కొరకు రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓఆర్ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించేందుకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలు, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలలో వాటర్ ట్యాంక్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ కోమల్ రెడ్డిలతో కలిసి హాజరు కాగా, మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 3 లక్షల 31 వేల 935 మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా ఇప్పటి వరకు 209 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభించడం జరిగిందని, ఈ నెల 17వ తేదీ వరకు వరకు 337 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సన్నబియ్యం పంపిణీలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్దిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ఉప తహశిల్దార్ స్రవంతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రైతుల కష్టాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టింగ్ పేరుతో దోచుకుంటుందని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు ఆరోపించారు. హాజీపూర్ మండలం పడ్తాన్ పల్లి, కర్ణమామిడి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం వారు బిజెపి కిసాన్ మోర్చా నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్ర వద్ద రైతుల ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతుల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి 15 రోజులు దాటిన ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు. రైతుల పండించిన దాన్యంలో ఎలాంటి తాలు తప్ప లేకున్నా తూర్పాల పేరుతో కొనుగోలు కేంద్రం కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేయడం ఆలస్యం కావడంతో అకాల వర్షాల వల్ల ఎక్కడ తమ ధాన్యం వర్షార్పణం అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్న, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అదేవిధంగా రైతులకు కొనుగోలు కేంద్రాల మౌలిక సదుపాయాలు కల్పించ లేదని ఆరోపించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వెంటనే ఎలాంటి షరతులు లేకుండా, కట్టింగ్ లేకుండా ధాన్యం ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తమ్మిడి శ్రీనివాస్, పెద్దపల్లి పురుషోత్తం, మాధవరపు వెంకటరమణ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, బియ్యాల సతీష్ రావు, గడ్డం స్వామిరెడ్డి, బొలిశెట్టి అశ్విన్, మడిపల్లి సత్యం, కొట్టే ప్రశాంత్, మారు వెంకట్ రెడ్డి, బొడ్డు తిరుపతి, జూపాక ధర్మయ్య లు పాల్గొన్నారు.

# పని గంటల పెంపుకు వ్యతిరేకంగా పోరాడాలి

### (టియుసిఐ) జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై,లివింగ్ వేతనంకై, కనీస పెన్షన్ 9000 రూపాయల కోసం పోరాడాలనిదీనికై 139వ మేడేను జయప్రదం చేయాలని,మేడే స్ఫూర్తితో పని చేయాలని తెలంగాణ ప్రతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఎడపల్లి మండలం అంబం గ్రామంలో బీడీ కార్మికులతో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈదేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు.ఈ సమావేశంలో, గంగాలక్ష్మి, అనురాధ, జె.సరిత, నవనీత, సునంద, కవిత, రజిత,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కేకే 5 గని మేనేజర్ మొండి వైఖరి మార్చుకోవాలి

### లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం
### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకోవాలని లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మరింత ఉధృతం చేస్తామని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు స్పష్టం చేశారు. శనివారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో యూనియన్ గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్, గని పిటి కార్యదర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం పలు సమస్యలపై గని మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గనిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మైన్స్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని తెలిపారు. గత నాలుగు నెలలుగా సమస్యలు పెండింగ్లో ఉన్న పట్టించుకోవడంలేదని, సర్ఫేస్ బంకర్ పై పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, కూలిపోయే స్థితిలో ఉన్న టబ్బు రిపేర్ మరమ్మతులు నిర్వహించాలని, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించాలని, పంపు వాల్ లు సరిచేయాలని తదితర చిన్న చిన్న సమస్యలను సైతం గని మేనేజర్ పట్టించుకోకపోవడంతో ఆందోళన చేయడం జరిగిందని తెలిపారు. గనికి కొత్తగా వచ్చిన మేనేజర్ మొండి వైఖరికి నిరసనగా మైన్ కమిటీ కమిటీ సమావేశాన్ని బైకాట్ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో జరిగిన మైన్స్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టి తీసుకు వచ్చిన సమస్యలను ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ విషయమై సభ్యులు గని మేనేజర్ ను ప్రశ్నిస్తే, మేనేజర్ నేను పిట్ కార్యదర్శితో మాట్లాడను, కమిటీ సభ్యులతోనే మాట్లాడతానని యూనియన్ ను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా తానే గని మేనేజర్ నని అంటూ స్వయంగా కార్మికులకు తన ఫోన్ నెంబరు ఇచ్చి, ఏదైనా సమస్య ఉంటే యూనియన్లకు కు సంబంధం లేకుండా, నేరుగా తనని కలవాలని చెబుతూనే, కార్మికులు సమస్యలను ఆయనను కలిస్తే, వారితో ఇబ్బందిగా మాట్లాడటమే కాకుండా, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రశాంతంగా గని 107 శాతం బొగ్గు ఉత్పత్తి సాధిస్తే, కొత్తగా వచ్చిన మేనేజర్ కార్మికుల్లో అలజడి సృష్టిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా మేనేజర్ తన మొండి వైఖరిని మార్చుకోకుంటే గుర్తింపు కార్మిక సంఘంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పతంజలి యోగ ఆధ్వర్యంలో అలీసాగర్ వద్ద మడ్ బాత్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎండాకాలం సందర్భంగా చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని అలాగే సోరియసిస్ వంటి దీర్ఘకాలిక, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మడ్ బాత్ (మట్టి స్నానం) ఆచరిస్తే చర్మం పై సూక్ష్మ రంధ్రాలు పరిశుభ్రమై చర్మ వ్యాధులు నయమవు తాయని పతంజలి యోగ నిర్వాహకులు పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ బోటింగ్ పాయింట్ వద్ద పతంజలి యోగ గురువు ప్రభాకర్ ఆధ్వర్యంలో నేడు(మడ్ బాత్) ఉదయం 7గంటలకు మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చర్మ సమస్యలు తలెత్తుతాయని అలాగే దీర్ఘకాలిక చర్మ సంబంధించిన వ్యాధులు బాధపెడుతున్నా మట్టి స్నానం ద్వారా చర్మ రోగాలు నివారించుకోవచ్చని వారు తెలిపారు.మట్టి స్నానంలో ఉపయోగించే పుట్ట మట్టిలో వివిధ రకాల వనమూలికలను, గోమూత్రాన్ని కలిపి మృతిక స్నానాకి ఉపయోగిస్తారన్నారు.చర్మ వ్యాధుల నుండి కాపాడుకోవాలనుకొనే వారు వనమూలికలతో కూడిన మట్టిని శరీరానికి అంతటా రాసుకొని రెండు గంటల పాటు ఎండలో నిలబడి ఈ మట్టి స్నానం ఆచరించాలని వారు పేర్కొన్నారు.దీంతో శరీరం మంచి కాంతివంతంగా తయారవడమే కాకుండా చర్మ వ్యాధులు దూరమౌతాయన్నారు.ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కే దేశ ప్రజల మద్దతు

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కే దేశ ప్రజల పూర్తి మద్దతు ఉందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. ఈడి చార్జ్ షీట్ లో అక్రమంగా సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ లపై దాఖలు చేసిన తప్పుడు కేసులకు నిరసనగా జాతీయ యూత్ కాంగ్రెస్ పిలుపులో భాగంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నిర్వహించిన హైదరాబాదులోని ఈ.డీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ తో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులను హైదరాబాద్ లో అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ.. కక్ష సాధింపు చర్యలలో భాగంగానే అక్రమంగా మా అగ్ర నాయకులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈ.డి తో చార్జిషీట్ లో అక్రమంగా వారి పేర్లను చేర్చారని ఆయన మండిపడ్డారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక సోనియా గాంధీ పై, రాహుల్ గాంధీ పై అక్రమంగా అవినీతి బురద జల్లే కుట్రను మోడీ, అమిత్ షాలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా గాంధీ కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నీతి, నిజాయితీ, నిబద్ధత దేశ ప్రజలందరికీ తెలుసునని, రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి బంగపాటు తప్పదని గ్రహించి అక్రమంగా గాంధీ కుటుంబ సభ్యులైను వేధించే ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుయుక్తులకు పాల్పడిన దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని, వారికి దేశ ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంజిని గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనుపాల్ కిరణ్, బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షుడు చరణ్, నార్త్ మండల్ అధ్యక్షుడు దినేష్, ఉపాధ్యక్షుడు గడ్కోల్ సంతోష్, మాక్లూర్ మండల్ అధ్యక్షుడు వినోద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ విజయం కార్యకర్తలకు అంకితం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా, పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం తమ పార్టీ కార్యకర్తలకే అంకితం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన జనార్దన్ గార్డెన్లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు బిజెపి మొదట రెండు సీట్ల గెలుపు తో ప్రారంభం అయ్యి నేడు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తల కృషి అన్నారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, కార్యకర్తల కృషితో ఎనిమిది మంది శాసనసభ్యులు గెలిచారని, రేపు రాబోయే రోజుల్లో ఎనభై మందితో గోల్కొండ ఖిల్లా మీద కాషాయ జెండా ఎగురావేసి అధికారంలోకి వస్తాము అని ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఎమ్మెల్సి స్థానాలను కోల్పోవడంతో కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతు వీధి రౌడీలుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు, ప్రజాస్వామ్యంలో ప్రజలే వాళ్లకు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో వార్డ్ మెంబెర్ దగ్గరనుంచి, సర్పంచ్, ఎంపీటీసి, జడ్పీటీసీ, కార్పొరేటర్లుగా బిజెపి పాగా వేయాలని, కార్యకర్తల గెలుపునకు ప్రజాప్రతినిధులము కష్టపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాన్కంపేట్ లో వివాహిత యువతి అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన బోయినపల్లి పావని అనే వివాహిత యువతి కనబడడం లేదంటూ కుటుంబీకులు శనివారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు..ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపిన వివరాల మేరకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల బోయినపల్లి పావని ఈనెల 18న మధ్యాహ్నం నుండి కనబడడం లేదని భర్త కృష్ణమాచార్యులు పిర్యాదు చేశారన్నారు. యువతి కుటుంబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-04-2025


# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి

- సెక్టర్-3 సింగరేణి పాఠశాలలో బోధనకు అనుమతి మంజూరు
- ధృవీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
- ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం


టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవ సత్ఫలితానిచ్చింది. రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టర్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి మంజూరు చేస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు శనివారం ధృవీకరణ పత్రం జారీ అయ్యింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ సిబిఎస్ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది సైతం ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో సిబిఎస్ఈ అధికారుల బృందం రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి ఉన్నత పాఠశాలను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి, అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సిబిఎస్ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించి, ధృవీకరణ పత్రాన్ని ను జారీ చేస్తూ, 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి సెక్టర్ 3 సింగరేణి ఉన్నత పాఠశాలలో సీబీఎస్ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సిబిఎస్ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు సిఎండి ఎన్ బలరాం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్ బలరామ్ తెలిపారు.

## సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు

- జలగలా పీడిస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలి
- పెద మహిళలకు ఉచితంగా రుణాలు అందించాలి
- బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని వర్తింపజేయాలి
- విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

సామాన్య ప్రజలను మైక్రో ఫైనాన్స్ సంస్థ లు నడ్డి విరుస్తున్నయనీ ఆటువంటి మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలని .. ఆ సంస్థల వల్ల అనేకమంది పేద మహిళలు అభాసపాలై ఆత్మహత్యలే శరణ్యంగా చనిపోవడం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ కె వి పి ఎస్ సి మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు మండల కేంద్రమైన బోనకల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టకొచ్చాయని వెంటనే వాటిపై కొరడా రులొపించి ప్రభుత్వం సుమోటోగా తీసుకొని ఆ సంస్థలను మూసి వేయాలనివారు తెలిపారు. అట్టి సంస్థ లను మూసి వేసే బాధ్యత అధికారులకు అప్పజెప్పాలని వారు తెలిపారు పల్లెలలో పెన్ను భూతముల పట్టిపీడిస్తున్న ఈ మైక్రోఫైనన్స్ సంస్థలు వైపు అమాయకులు ప్రజలు వెళ్లకుండా డ్వాక్రా గ్రామ సమైక్యల ద్వారా పల్లెల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలను చైతన్య పరచాలని వారు డిమాండ్ చేశారు అనేకమంది దళిత బిడ్డలు, నిరుపేద కుటుంబాలు రోడ్డున పడి ఏమి చేయలేని దిక్కుతోచని స్థితిలో అభాగ్యులవుతున్నారని దీన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి అట్టి కుటుంబాలు ఆదుకోవాలి అన్నారు అంతే కాకుండా పేద మహిళలకు ఉచిత రుణాలు అందించాలని డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేకమైన రుణాలు పూర్తిస్థాయిలో వడ్డీ లేకుండా నేరుగా బ్యాంకులు ద్వారా మంజూరు చేయాలన్నారు అదేవిధంగా ఎటువంటి బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి తద్వారా పేద కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని వారు కోరారు ఆర్థికంగా వెనకబడినటువంటి పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశం లో కెవిపిఎస్ నాయకులు నోముల పుల్లయ్య, ఏసుపోగు బాబు, సత్యానంద, శీను, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర పోరాట ఫలితంగానే పెన్షన్ ఫండ్ పెంపునకు ఉత్తర్వులు

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నిరంతర పోరాట ఫలితంగానే నేడు సింగరేణి సంస్థ ప్రతి టన్ను బొగ్గు ఉత్పత్తిపై 20 రూపాయలు పెన్షన్ ఫండ్ కు కేటాయించేందుకు అంగీకరించిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శనివారం వీడియో ప్రకటనలో తెలిపారు. సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం గత మూడు దశాబ్దాలుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. కేంద్రమంత్రిగా పనిచేసిన కాకా వెంకటస్వామి ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ, అనంతరం ఒక్క రూపాయి సైతం పెన్షన్ పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాలక వ్యవస్థలకు వ్యతిరేకంగా తాను కేంద్ర మంత్రులను, సింగరేణి అధికారులను కలిసి, వారిపై ఒత్తిడి చేయడం తోపాటు పార్లమెంట్ లో సైతం గలమెత్తి, వినతిపత్రాలు సైతం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. దీని ఫలితంగానే పెన్షన్ ఫండ్ కు సింగరేణి యాజమాన్యం 20 రూపాయలు కేటాయించడం జరిగిందని, దీంతో సుమారు 140 కోట్ల రూపాయల భారీ నిధి పెన్షన్ ఫండ్ కు చేరుతుందన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని, తన లక్ష్యం ప్రతి కార్మికుడికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ అందే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ఒక వ్యక్తిదే కాకుండా లక్షల మంది కార్మికుల ఆకాంక్ష అని తెలిపారు.

## జర్మనీలో ఉపాధి అవకాశాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా ఉపాధి శిక్షణ శాఖ అధికారి రవికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్) ద్వారా ట్రిపుల్ విన్ ప్రాజెక్టు క్రింద అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం లక్ష్యంగా జర్మన్ ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ, జర్మన్ ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ సమన్వయంతో జర్మనీలో ఉపాధి అవకాశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఉపాధి శిక్షణ శాఖ అధికారి రవికృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని గుర్తింపు పొందిన కళాశాలల నుండి జిఎన్ఎం, బిఎస్ సి నర్సింగ్ చేసి 21-38 సంవత్సరాల వయస్సు, ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో జిఎన్ఎం అభ్యర్థులకు కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండాలని, వృద్ధుల సంరక్షణ, పాలియేటివ్ కేర్ (హెూమ్కేర్, నర్సింగ్ హెూమ్) లో నర్సింగ్ అనుభవం, విధులలో పని చేయడం, ఇన్-పేషెంట్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంటెన్సివ్ కేర్, ఇంటర్మీడియట్ కేర్ యూనిట్, జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్, కార్డియాలజీ, వార్డు, జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు, నియోనాటాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, ఓటి, సైకియాట్రి వంటి విభాగాలలో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలని, గత 6 నెలలలో పొందిన బి1 సర్టిఫికెట్ కలిగిన జర్మన్ భాష నైపుణ్యత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో బి1 స్థాయి వరకు జర్మన్ నేర్చుకునే అవకాశం ఉంటుందని, యజమానితో విజయవంతంగా నియామకం పొందిన తరువాత, వారు రిజిస్టర్డ్ నర్గా గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్మనీలోని ఆసుపత్రులలో నర్సింగ్ సహాయకులుగా పని చేస్తారని, ఆకర్షణీయమైన వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9440051581, 9440048500, 9440052081 సంప్రదించాలని, తమ రెస్యూమ్ ను ఈ నెల 25వ తేదీలోగా germanytriplewin2025@gmail.com కు ఈమెయిల్ చేయాలని, అదనపు సమాచారం కొరకు ఆన్లైన్లో www.tomcom.telangana.gov.in వెబ్సైట్ ను సందర్శించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా ఇస్రో వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 50వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం మాట్లాడుతూ, ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రయోగంతో ప్రారంభమైన ఇస్రో ప్రయాణం నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇస్రో 50 సంవత్సరాల విశిష్ట ప్రయాణాన్ని గుర్తుచేసే సందర్భాన్ని విద్యార్థులు ప్రేరణగా మలుచుకోవాలని సూచించారు. విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించడానికి ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 4 నుండి అక్టోబర్ 10 వరకు జరిగే ప్రపంచ అంతరిక్ష వారోత్సవం-2025 థీమ్ లివింగ్ ఇన్ స్పేస్ (అంతరిక్షంలో జీవితం ఎలా సాధ్యమవుతుంది)ను పరిచయం చేయాలనే వార్షికోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని వివరించారు. నేడు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థులలో అంతరిక్ష పరిశోధనపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితోనే పెన్షన్ ఫండ్ పెంపునకు ఉత్తర్వులు

**ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ కృషితోనే సింగరేణి, కోల్ ఇండియా యాజమాన్యాలు బొగ్గు గని కార్మికుల పెన్షన్ ఫండ్ కు టన్ను బొగ్గు ఉత్పత్తికి 20 రూపాయలు జమ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు. శనివారం పట్టణంలోని బి 1 క్వార్టర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతపురం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రిటైర్మెంట్ కార్మికులు పెన్షన్ పెంపు కోసం పోరాడుతుండగా పెద్దపల్లి ఎంపీగా గెలుపొందిన గడ్డం వంశీకృష్ణ గత సంవత్సరం నుండి పార్లమెంట్లో పోరాటాలు చేస్తున్నారని, నేడు ఆయన కృషితోనే పెన్షన్ ఫండ్ పెరిగేలా సింగరేణి యాజమాన్యం సైతం టన్ను బొగ్గు ఉత్పత్తికి 20 రూపాయలు జమ చేయనున్నట్లు ఉత్తర్వులు జారీ చేయగా దీంతో సుమారు 140 కోట్ల నిధులు సీఎంపిఎఫ్ ట్రస్టుకు జమ కానున్నాయని తెలిపారు. ఇది కేవలం గడ్డం వంశీకృష్ణ పోరాటం వలన సాధ్యమైందన్నారు. కాకా వెంకటస్వామి సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. రిటైర్ కార్మికులకు కనీస పెన్షన్ పది వేల రూపాయలు ఇవ్వాలని గడ్డం వంశీకృష్ణ కేంద్రంపై ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్, నేరువట్ల శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, గడ్డం రజిని, ఎర్ర రాజు, మంకు రమేష్, పాషా, జమీల్, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, మాయా తిరుపతి, అర్జున్, జావిద్, సంతోష్, శ్రీనివాస్, ఖలీల్, రవి కిరణ్, సుజిత్, అన్వేష్, గణేష్ లు పాల్గొన్నారు.

## ఆశనగర్ శివారులో ట్రాన్స్ఫార్మర్ రాగి వైర్లు చోరీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో ట్రాన్స్ఫార్మర్ లను ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగలను, ఆయిల్ ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడుతున్నారు. తాజాగా శనివారం ఎడపల్లి మండలంలోని అంబం గ్రామ శివారులో ఆశానగర్ వద్ద వ్యవసాయ క్షేత్రంలో ఓ ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసిఅందులో విలువైన ఆయిల్ను రాగి తీగలనును ఎత్తుకెళ్లారు.ఎడపల్లి మండల ంలో గత సంవత్సర కాలంగా పదుల సంఖ్యలో ట్రాన్స్ఫార్మర్లను దొంగలు ఇలాగే రాగి తీగలను ఆయిల్ చోరీ చేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు పేర్కొంటున్నారు.రైతులు ఓ కంట కనిపెట్టి అనుమానస్పద వ్యక్తుల కదలికలపై ఓకన్నేసి ఉంచాలని రాగితీగల దొంగలను పట్టుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**తెలంగాణ ఉద్యోగుల జాక్ కో- చైర్మన్**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ సిటీ



తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కో - చైర్మన్ నర్సయ్య అన్నారు. శనివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో నర్సయ్య హాజరయ్యారు. గజిటేడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నిజామాబాద్ జిల్లా కో - చైర్మన్ గా జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు నర్సయ్య ఎంపికైన సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో సమావేశం జరిగింది. జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తో పాటు ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు చిన్నయ్య, ఉపాధ్యక్షులు బుద్ధిరాజ్, ప్రధాన కార్యదర్శి చంద్ర విఠల్, శ్రీనాథ్, రజియుద్దిన్ అస్లాం, నారాయణ, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం ఉపాధ్యక్షులు జాఫర్, ప్రధాన కార్యదర్శి నారాయణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్ బాబు, రవి, ప్రకాష్, తులసీదాస్, శంకర్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్ష చూపడం దుర్మార్గం

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వేసవి కాలంలో దంచి కొడుతున్న ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతున్న అధికారులు మాత్రం ప్రాంతాలవారీగా కార్మికులను విభజిస్తూ, కార్మికుల పట్ల వివక్షను చూపించడం దుర్మార్గమని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. శనివారం సింగరేణి ఏరియాలోని సివిక్ మాస్టర్ పాయింట్ వద్ద సిఐటియు ఇచ్చిన పిలుపులో భాగంగా సివిక్ కార్మికులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదాన్ని అధికారులే పాటించకపోగా, ప్రాంతాలవారీగా కార్మికులను విడగొడుతూ, వివక్షను పాటించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంలో, ఇతర ప్రాంతాలలో గత పది రోజుల నుండి పని వేళలు మార్చినప్పటికీ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలో మాత్రం అందుకు విరుద్ధంగా, పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెబుతున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకని, పని వేళలు మార్చినంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా, అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులు చిన్న చూపు అని ప్రశ్నించారు. ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలన్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎం స్పందించి, కార్మికుల ఆరోగ్య దృశ్య పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరారు. లేని పక్షంలో కాంట్రాక్టు కార్మికులందరిని ఐక్యం చేసి, ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలకు సైతం పిలుపునిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతి ,చంటి, దేవేందర్, రమేష్, రాయమల్లు, దేవి, లక్ష్మి, అనిత లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (20-04-2025)M_times of varha main (13-2).qxd 4/20/2025 6:48 AM Page 7



## శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామికి
# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు





**వర్ధన్నపేట,19ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:**

గౌడ కులస్తుల ఇలవేల్పులైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కంఠమహేశ్వర స్వామిని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని గౌడన్నల ఇలవేల్పులైన శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లంద గౌడ సంఘం సభ్యులు మాజీ మంత్రిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... 27న ఎలుకతుర్తిలో జరిగే బి.ఆర్.ఎస్. రజతోత్సవ (కెసిఆర్) మహాసభకి సూర్యాపేట నుండి 30 ఎడ్లబండ్లతో ర్యాలీగా బయలుదేరి ఇల్లంద గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో విడిది చేయాలని గౌడ సంఘం నాయకులను కోరగా, అందుకు గౌడ సంఘం సభ్యులు సుముఖత తెలిపారని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సమ్మెట సూరి, ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య, కుల పెద్దలు సట్ల నరసింహులు, కత్తి వేణు, మాజీ అధ్యక్షుడు సమ్మెట యాకయ్య, సట్ల సమ్మయ్య, సట్ల లక్ష్మినారాయణ, పెద్దగోని కోటేశ్వర్, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో సత్తా చాటిన
## శ్రీ చైతన్య విద్యార్థులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, అనేక బహుమతులు గెలుచుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో పాటు ఇటీవల జరిగిన నాసా ప్రాజెక్టో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, పథకాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ, ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో పాఠశాల విద్యార్థిని కే వర్షిని ప్రథమ బహుమతిగా సాధించగా, ద్వితీయం బహుమతి వి సాయి ఈశ్వర్, తృతీయ బహుమతి సిహెచ్ శ్రీమాన్, నాలుగో బహుమతి ఎస్ సాద్విన్, ఐదో బహుమతి బి శ్రీచరణ్, ఎన్ అనిక లు గెలుపొందగా, సుమారు 119 మంది విద్యార్థులు కన్సలేషన్ బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన నాసా ప్రాజెక్ట్ లో పాఠశాల విద్యార్థి మూడో బహుమతి సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవిందరెడ్డి, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కోఆర్డినేటర్లు నాగరాజ్, జయశ్రీ, డీన్ రవికుమార్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, ఐఎన్టిఎస్ఓ ఇంచార్జ్ వీణ, నాసా ఇంచార్జ్ మమత లు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలు కావద్దు..

### తెలంగాణ ఆంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు



పార్టీ నాయకులుగ్రామ పెద్దలు, తదితరు లు పాల్గొన్నారు





**టైమ్ ఆఫ్ వార్త, బిక్కనూర్ :**

మత్తుకు బానిసలు కావద్దని కల్తీ కల్లు పై బిక్కనూరు మండలంలోని బిక్కనుర్, పెద్దమల్లారెడ్డి,జంగంపల్లి, రామేశ్వర్ పల్లి గ్రామాలలో తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు మండల్ ఇన్చార్జిగా నార్కోటిక్ డి.యస్.పి పుష్పన్ కుమార్ ఆధ్వర్యంలో భిక్నూర్ మండలంలోని భిక్నూర్, రామేశ్వర్ పల్లి, జంగంపల్లి, పెద్దమల్లారెడ్డి గ్రామాలలో "మాదకద్రవ్యాలు (డ్రగ్స్, గంజాయి) మరియు కల్తీ కల్లు త్రాగడం వల్ల కలిగే అనర్థాలు,అవి మన ఆరోగ్యం పై చూపించే దుష్ప్రభావాల అవగాహన గురించి ర్యాలీలు, సదస్సులు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, పెద్ద మల్లారెడ్డిగ్రామపంచాయతీ ఈవో లక్ష్మి, ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, వైరా సంఘాలు , పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి వర్కర్లు, ఆశ వర్కర్స్, ఐకెపి సిబ్బంది,ఆయా గ్రామాల నాయకులు, వీడీసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ టెంట్ హౌస్ స్వామి, మాజీ ఎంపిటిసి సభ్యుడు కోడూరు సాయ గౌడ్, బిజెపి గ్రామ అధ్యక్షుడు మెట్టు స్వామి, ఇటిక్యాల బాగా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఐకెపి ఏపీఎం శ్రీనివాస్, సి సి, కారోబారు యాదగిరి, సల్మేడ బాబు,వివిధ

## ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



క్రీస్తు విశ్వాసులు శనివారం పట్టణంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ ఉత్సాహంగా సాగింది. పట్టణంలోని సిఎస్ఐ చర్చి, అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ లో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు. పట్టణంలోని దొర్ల బంగ్లా ప్రాంతం నుండి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ సియస్ఐ చర్చి వద్ద ముగించారు. షాలోమ్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఏలీయా జెండా ఊపి, ఆనందోత్సాహాల మధ్య ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సియస్ఐ చర్చి పాస్టర్ రెవ బంటు జెర్మియా మాట్లాడుతూ, యేసు క్రీస్తు మరణం,3వ రోజున మృత్యుంజయుడై తిరిగి లేచిన సందర్భంగా ఈ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు.యేసు ప్రభువు ప్రేమ,కరుణ,త్యాగం గురించి పురవీధులలో వివరిస్తు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి,యేసు కోసం పరుగెడదాం అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు ఆనంద్,జూపాక సోల్మాన్,ముల్కల జాన్ ప్రసాద్,సంతపురి సునిల్, బత్తుల కిషోర్,కొండ రాజరత్నం,నక్క కమల్ బాబు లు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల
## రహిత జిల్లాగా మార్చుకుందాం

### రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య





**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చుకుందామని రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో డి.ఎస్.పి బుచ్చయ్య అన్నారు. సదాశివనగర్ మండలం కేంద్రంతోపాటు మర్కల్, ధర్మరావు పేట్, కుప్రియాల్, ఆదర్శ పాఠశాల, సదాశివ నగర్ గ్రామపంచాయతీ వద్ద సమావేశాలు నిర్వహించి డ్రగ్స్, కల్తీకల్లు, గంజాయిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమావేశం లో డి.ఎస్.పి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల న్నారు. మత్తు పదార్థాల వల్ల మనిషి ఆరోగ్యం క్షినింస్తుందని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 1098 కు కాల్ చేయాలన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించి సమాజాన్ని కాపాడుదాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయకుమార్, సదాశివనగర్ ఎస్సై రంజిత్, ఎంపీ ఓ సురేందర్, డాక్టర్ ఆస్మా, మానసిక వైద్యులు రమణ, మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, వడ్ల రాజేందర్, బీరయ్య, సుధాకర్ రెడ్డి, పెసరి సాయిలు, సురేష్ గుప్తా, అంగన్వాడీ టీచర్లు, వైద్య, ఆశ సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీకి మరో ప్రాణం బలి

### అశోక్ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని కోటపల్లి మండలం ఇసుక క్వారీ వలన గోదవరి పరివాహాక ప్రాంతంలో మరొకరు బలి అయ్యారని బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కోటపల్లి మండలం గోదావరి నీటి గుంతలో పడి శనివారంపూరెళ్ల అశోక్ మృతిచెందగా, సంఘటన ప్రదేశాన్ని బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నెల రోజుల క్రితం పారుపల్లి వాసి ఇదే క్వారీ వద్ద చనిపోయాడని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరపడం వల్ల 30, 40 ఫీట్ల లోతు గుంతలు ఏర్పడి, నీటి ప్రవాహంతో లోతు తెలియక నిన్న పుట్టినరోజు చేసుకున్న విద్యార్థి గోదావరి స్నానానికి వెళ్లి, నీటి ప్రవాహం వలన నీటి లోతు తెలియక ఇసుక గుంతలో పడి చనిపోయాడని ఆవేదన వ్యక్తంచేశారు. అశోక్ కుటుంబ సభ్యులకు బిజెపి తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ మైనింగ్ డిపార్ట్మెంట్, ఇసుక క్వారీ కాంట్రాక్టర్ బాధ్యత వహించి, అశోక్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్, కాసెట్టి నాగేశ్వరరావు, మంత్రి రామయ్య, పెద్దింటి పున్నం చందు, పెద్దింటి లచ్చన్న, రాపర్తి వెంకన్న, బుర్ర రాజేశ్వర్ గౌడ్, శ్రీపాల్, కమ్మల శ్రీనివాస్, కేవీఎన్ శ్రీనివాస్, వంశీ గౌడ్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్న
## ప్రభుత్వాధికారి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని చెన్నూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. చెన్నూరు మున్సిపల్ కమిషనర్ వైఖరికి నిరసనగా శనివారం మున్సిపల్ కార్యక్రమంలో ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు సంబంధించిన వాల్ రైటింగ్ పై మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో సున్నం వేసి తొలగించడం సరైనది కాదని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నకు వ్యతిరేకంగా మున్సిపల్ కార్యాలయంలో నినాదాలు చేస్తూ, కార్యాలయంలో బైఠాయించి, తక్షణమే మున్సిపల్ కమిషనర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణ..?

(మొదటి పేజీ తరువాయి)..

పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ దేశ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బాహాటంగానే ఆర్ఎస్ఎస్, భారతీయ జనతా పార్టీ భావాలు కలిగి ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కొనసాగుతున్న వారు పార్టీ ని స్వచ్ఛందంగా వీడిపోతే పార్టీకి మంచిదని, తాము అసలు సిసలైన కాంగ్రెస్ వాదులతో పార్టీని నిర్మించుకుంటామని ఒక్కణించి చెబుతున్న రాహుల్ వ్యాఖ్యలు ఏ మేరకు పనిచేస్తాయో వేసి చూడాల్సిందే. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపై తెచ్చి ప్రభుత్వాన్ని నిలుపుకునేందుకు అగ్ర నాయకులు రంగంలో దిగి పార్టీలో క్రమశిక్షణ అతిక్రమించ్చుతున్న నాయకులను దారిలో పెట్టకపోతే, రాహుల్ గాంధీ నమ్మినబంటు టిపిసిసి వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెబుతున్నట్లు సంస్థాగతం గా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వం తన మనుగడ కొన సాగిస్తుందన్నది ఏ మేరకు వాస్తవిక రూపందాల్చనున్నదో వేచి చూడాల్సిందే? అని రాజకీయ సేఫాలాజిస్టులు, అభిప్రాయపడుతున్నారు.




## కల్తీ కల్లు, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు ర్యాలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**





గాంధారి మండల కేంద్రంలోని గాంధారి గ్రామ పంచాయతీ లో శనివారం కల్తీ కల్లు, డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కల్తీ కల్లు, డ్రగ్స్ తో కలిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేసారు. యువత మాదాక ద్రవ్యాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మదకద్రవ్యాలకు అలవాటు పడి చెడు మార్గం వైపు వెళ్తూ, సమాజంలో చెడు వాతావరణం ఏర్పాటుకు కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా సంబంధిత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ని రహదారిలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యాంటీ నార్కోటిక్ డిఎస్పి సోమనాథం, గాంధారి ఎస్సై ఆంజనేయులు, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎంపీ ఓ లక్ష్మినారాయణ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పెంటయ్య, డాక్టర్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం వనిత, ఆశ వర్కర్లు పంచాయతీ సిబ్బంది, వీడిసి చైర్మన్ నాగ్లూర్ మల్లేష్, గ్రామ పెద్దలు తూర్పు రాజు, గడ శంకర్ లైని రమేష్, కొమ్ముల రమేష్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానం చేసిన
## యువకులకు కౌన్సిలింగ్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని తాళ్ల గురుజాల పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ మద్యపానం చేసిన యువకులకు శనివారం బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ గుడి ఏరియాలో బహిరంగ మద్యపానం చేస్తున్న మంటరి శ్రీకాంత్, కారుపాకల శ్రీకర్, ఆత్రం శ్రీకాంత్, చింతపురి మధు, కొండారి అంజన్న లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, యువత మద్యపానం, గంజాయి లాంటి దురాలవాట్లకు బానిసలు కాకుండా, సత్ప్రవర్తతో మెలగాలని, మంచిగా చదువుకొని జీవితంలో ఎదగాలని సూచించారు. బహిరంగ మద్యపానం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.